01ATP06_01ATP06.qxd 06-08-2026 PM 11:10 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 07 ఆగస్టు 2026 పేజీలు : 04


# నియంతలా వ్యవహరిస్తే కాలగర్భంలో కలవక తప్పదు




అనంత ఆధ్వర్యంలో రిలే దీక్షకు భారీగా హాజరైన వైసిపి శ్రేణులు

- నారాలోకేష్ రాజీనామా చేసేంత వరకు పోరాడుతాం
- రిలే దీక్షలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత
- వైసిపి దీక్షలకు మద్దతు నిచ్చిన సిపిఐ నేతలు

**అనంతపురం సిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

నియంతల్లా వ్యవహరించిన ఎంతో మంది కాల గర్భంలో కలిసి పోయారని చంద్రబాబునాయుడుకు కూడా అదే పరిస్థితి వస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. డిఎస్సీ-2025 అక్రమాలపై సిబిఐ విచారణ డిమాండ్‌తోపాటు విద్యార్థి, >> 4

## అనంతపురంలో జాతీయ హార్టికల్చర్ సంస్థలు ఏర్పాటు చేయాలి

- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి ఎంపీ అంబికా లక్ష్మినారాయణ వినతి

**అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో**



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం జిల్లాను దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ కోరారు. గురువారం ఢిల్లీలో మంత్రిని కలిసిన సందర్భంగా ఎంపి ఆయనకు అనంతపురం జిల్లా గురించి వివరించి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన తెలియజేస్తూ.. జిల్లాలో జాతీయ స్థాయి హార్టికల్చర్ సంస్థలు, పరిశోధన కేంద్రాలు, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అనంతపురం జిల్లా ప్రస్తుతం "ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్"గా పేరుగాంచిందన్నారు. జిల్లాలో సుమారు 1,21,761 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతుండగా, ఏటా 32.63 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. అరటి, దానిమ్మ, బత్తాయి, నారింజ, బొప్పాయి, జామ, సపోటా వంటి పండ్ల ఉత్పత్తిలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని కేంద్ర మంత్రి గారికి వివరించారు. వరుస కరువుల కారణంగా వేరుశెనగ సాగు తగ్గినప్పటికీ రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లి తమ ఆదాయాన్ని పెంచుకున్నారని పేర్కొన్నారు.

అనంతపురం రైతులు ప్రస్తుతం 26 రకాల పండ్ల పంటలు, 29 రకాల కూరగాయలు, 8 రకాల సుగంధ ద్రవ్యాలు, 7 రకాల తోటల పంటలు, 10 రకాల పూల పంటలు, 5 రకాల ఔషధ మొక్కలు సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అవకాడో, లీచీ, మకాడామియా, నాన్‌చిల్లింగ్ ఆపిల్ వంటి విదేశీ పంటలను కూడా విజయవంతంగా సాగు చేస్తూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతను స్వీకరిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాయలసీమ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో అనంతపురం జిల్లాలో మరో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తరించనుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.40,000 కోట్లతో పాటు కేంద్రం నుంచి రూ.60,000 కోట్ల సహకారం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాయలసీమను దేశంలోనే అతిపెద్ద ఉద్యాన కేంద్రంగా మార్చే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా కేంద్ర ప్రభుత్వం అనంతపురంలో నాలుగు కీలక సంస్థలను ఏర్పాటు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు కేంద్రాల ఏర్పాటు వల్ల అనంతపురం జిల్లాతో పాటు మొత్తం రాయలసీమ హార్టికల్చర్ రంగం దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతుందని, రైతుల ఆదాయం పెరగడం, గ్రామీణ ఉపాధి అవకాశాలు విస్తరించడం, ఎగుమతులు పెరగడం, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఎంపీ అంబికా కోరారు.

# అక్రమాలకు రీసర్వే అధికారుల ఆమోదముద్ర..?

- రీసర్వేలో అర్హుల చెంత అనర్హులకు చోటు
- కొత్త వివాదాలకు దారి తీస్తున్న రీసర్వే
- కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు..!

**పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**



రీ సర్వే చేస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

రైతుల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియ పుట్లూరు మండలంలో విమర్శలకు తావిస్తోంది. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన లేకుండానే కొన్నిచోట్ల రీసర్వే పూర్తి చేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు సైతం కొత్త రికార్డుల్లో చోటు దక్కించుకున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో దాదాపు 14 గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్లు సమాచారం. అయితే అధికారులు భూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులు, సాగు హక్కులు, పట్టా వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండా కేవలం ఆన్‌లైన్ రికార్డులు, మ్యాపుల ఆధారంగానే సర్వే ప్రక్రియను ముగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను తమ పేర్లపై వందలాది ఎకరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకుని బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అలాంటి భూములను గుర్తించి సరిచేయాల్సిన రీసర్వేలోనే వాటికి ఎల్పి నెంబర్లు కేటాయించడం ద్వారా అనర్హులకు అధికారిక గుర్తింపు లభించినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా అర్హుల ప్రక్కనే అనర్హులకు చోటు కల్పించిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తమవుతోంది. అంతేకాక, ప్రభుత్వ భూములకు సంబంధించి చట్టబద్ధమైన పట్టాలు ఉన్నాయా? అసలు ఆ భూములు ఎవరి సాగులో ఉన్నాయి ? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా రీసర్వే నిర్వహించారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డిపట్టా లేదా ఇతర చట్టబద్ధ హక్కులు లేని కొన్ని భూములు కూడా రీసర్వేలో నమోదు కావడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల వల్ల ప్రభుత్వ భూములు క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో కొత్త భూ వివాదాలు తలెత్తే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుట్లూరు మండలంలో జరిగిన రీసర్వేపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల పొంతన లేని సమాధానం :**

రీ సర్వేలో తప్పిదాలు చాలా జరిగాయని, ప్రభుత్వ భూములు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకొని, వారు సాగులో లేకపోయినా రీ సర్వే చేసి ఎల్పి నెంబర్ కేటాయించడంపై కొత్తగా వివాదాలు వచ్చే అవకాశాలు వున్నాయని సమాచారం ఇచ్చినా సర్వే, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రీ సర్వే విధి, విధానాలు ఏమిటి ? వాటిని ఎలా చేస్తున్నారు ? అని వార్త ప్రతినిధి వివరణ కోరగా పొంతన లేని సమాధానం వస్తోంది. ప్రభుత్వ భూములు, చెరువుల పోరంబోకులు, గుట్టలు, కాలువలు, ఇతర ప్రజా ఉపయోగ భూములు కూడా గతంలో కొందరి పేర్లపై ఆన్‌లైన్‌లో నమోదయ్యాయని, వాటిలో కొన్నింటికి రీసర్వే ద్వారా మరింత బలం చేకూరిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశాలపై లోతైన విచారణ జరపకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉందని రెవెన్యూ వ్యవహారాలపై అవగాహన ఉన్నవారు అభిప్రాయపడుతున్నారు. రీసర్వే ఉద్దేశం రైతులకు న్యాయం చేయడం అయినప్పటికీ, అర్హుల పక్కనే అనర్హులకు కూడా రికార్డుల్లో స్థానం కల్పించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో నిజమైన భూ యజమానులు మళ్లీ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ప్రశాంతంగా కనిపిస్తున్న సమస్యలు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున భూ వివాదాలకు దారితీసే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా అనర్హులు లబ్ధిదారులుగా కొనసాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భూముల రికార్డుల ఆధారంగా అందుతున్న పథకాల ప్రయోజనాలను అర్హులకే పరిమితం చేయాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు. అక్రమ రికార్డుల ఆధారంగా ప్రభుత్వ ప్రయోజనాలు పొందిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పుట్లూరు మండలంలో జరిగిన రీసర్వేపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఉన్నత రెవెన్యూ అధికారులు ప్రత్యేక విచారణ చేపట్టి ప్రతి గ్రామంలోని ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు, ఆన్‌లైన్ నమోదులను సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలు జరిగి ఉంటే సంబంధిత అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డీఎస్సీ అక్రమాలపై ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**పరిగి ఆగస్ట్ 6 ప్రభాతవార్త**




కార్యక్రమంలో వైసీపీ మాజీ మంత్రి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు నిరసనగా శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పరిగి మండల కేంద్రంలోని పరిగి మేజర్ పంచాయతీ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి..! ఉద్యోగాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, నేడు యువత ఆశలను అణిచివేస్తున్న ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలి..! డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు..! డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి..! మీడియాతో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ: డీఎస్సీ నియామకాల ప్రక్రియపై వెలువడుతున్న ఆరోపణలు, పారదర్శకతపై వ్యక్తమవుతున్న సందేహాలు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగ యువతలో తీవ్ర ఆందోళన నెలకొల్పాయన్నారు. ఉద్యోగం కోసం సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన అభ్యర్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, పారదర్శక నియామకాలు అంటూ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. యువతను ఆశలతో నిలబెట్టి, చివరకు అనిశ్చితిలోకి నెట్టడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. డీఎస్సీ వ్యవహారంపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన నెలకు 3,000 నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తుతో ఎవ్వరూ రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. యువతకు న్యాయం జరిగే వరకు, డీఎస్సీ వ్యవహారంపై పూర్తి స్పష్టత వచ్చే వరకు, ఎన్నికల హామీలన్నీ అమలయ్యే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## వివి జిరామ్ జి, పశుసంవర్ధక శాఖ పురోగతిపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 06, ప్రభాతవార్త ప్రతినిధి**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వికసిత్ భారత్ - గ్రామీణ్ ఉపాధి హామీ పథకం(వి బి జి రామ్ జి), ఉద్యానవన తోటల పెంపకం, పశుసంవర్ధక శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలు మరియు పురోగతిపై అధికారులకు కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఇప్పటివరకు 26,615 మంది వేతనదారులు పని నివేదించారని, జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సగటు దినసరి వేతనం రూ. 286.19 (91.73 ) సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, అన్ని మండలాల్లో నిర్దేశిత లక్ష్యాలను 100 పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కదిరి, నల్లచెరువు, ఓబులదేవరచెరువు, రొద్దం వంటి వెనుకబడిన మండలాల్లో ఉపాధి హామీ పనుల పురోగతిని తక్షణమే పెంచాలని ఆదేశించారు. జిల్లాలో పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యగా సముదాయ పశుగ్రాస పెంపకానికి చెరువు గర్భాలు, ప్రభుత్వ స్థలాలను వినియోగించుకోవాలని సూచించారు. డ్వామ కన్వర్జెన్స్ ద్వారా దాదాపు 200 ఎకరాల చెరువు భూముల్లో సముదాయ పశుగ్రాస పెంపకానికి గుర్తించడమైనది. పాడి రైతులకు ఉచితంగా 30 ఎంటిల పశుగ్రాస విత్తనాలు అందించాలని, అలాగే 50 సబ్సిడీపై 800 ఎంటిల పశువుల దాణా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి తొట్లు నిరంతరం పనిచేసేలా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో డిడబ్ల్యుఎంఎ పిడి విజయ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జెడి బ్రహ్మవేద తదితరులు పాల్గొన్నారు... అన్నా క్యాంటీన్లు, తాగునీరు, పారిశుద్ధ్య సేవలపై...ఘన వ్యర్థాల నిర్వహణ సంబంధించి పలు మౌలిక సదుపాయాలు, ప్రజా సేవల పురోగతిపై మునిసిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రజల నుండి 85 శాతం కు పైగా సానుకూల స్పందన రావడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మడకశిర,, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రులు 100 ఉత్తమ సేవలు అందుతుండగా, పుట్టపర్తి, ఏనుములపల్లి లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రవర్తన, నిర్ణీత వేళలకు క్యాంటీన్లు తెరవడంపై ఏకాగ్రత చూపాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నాణ్యత సగటున 66.72 శాతం ఉందన్నారు. ధర్మవరం (77.78 శాతం) లో మెరుగ్గా ఉన్నప్పటికీ, మడకశిర (35 శాతం), పుట్టపర్తి, హిందూపురం ప్రాంతాల్లో నీటి నాణ్యత, సరఫరా వేళలపై వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని మునిసిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ వర్కర్లు ప్రతిరోజూ ఇళ్ల నుండి చెత్తను సేకరించే ప్రక్రియ జిల్లాలో 62 శాతం సానుకూలంగా ఉందనీ, హిందూపూర్ (67.87 శాతం), పెనుకొండ (61.25 శాతం) ప్రాంతాల్లో మెరుగ్గా పనిచేస్తున్నా అన్నారు. వెలగని వీధి దీపాలను గుర్తించి, తక్షణమే కొత్త బల్బులు లేదా ఎల్ ఈ డి లు అమర్చి సమస్యను 2448 గంటల్లో పరిష్కరించాలని విద్యుత్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.

# అడ్డంకులు దాటి..సంఘటితాన్ని చాటి..!

- డీఎస్సీ అక్రమాలకు నిరసనగా వైకాపా రిలే దీక్ష
- తెదేపా నాయకుల దాష్టీకాన్ని, పోలీసుల ఒత్తిళ్లను దాటారు
- నిరుద్యోగ యువతకు సంఘటితాన్ని చాటారు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



తెదేపా నాయకులు తొలగించిన షామియానాపై పోలీసుల రక్షణలో వైకాపా నాయకుల నిరసన



వైకాపా నాయకులతో నిరసన విరమించమంటున్న పోలీసులు

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు6, ప్రభాతవార్త:**

డీఎస్సీ-2025లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు యాడికి మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు గురువారం నిర్వహించిన రిలేదీక్ష విజయవంతమైంది. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం ముంగిట దీక్షా శిబిరం వద్ద వైకాపా నాయకులు ఏర్పాటు చేస్తున్న షామియానాను తొలగించి తెదేపా నాయకులు ప్రదర్శించిన దాష్టీకాన్ని దాటి, త్వరగా దీక్షను విరమించాలంటూ పోలీసుల చేసిన ఒత్తిడిని దాటి నిరుద్యోగ యువతకు తమ సంఘటితాన్ని చాటారు. తొలుత తెదేపా మాజీ కన్వీనరు రుద్రమనాయుడు దీక్షా శిబిరం వద్దకు వచ్చి షామియానాలు తొలగించాలని, యాడికిలో వైకాపా నాయకులు ఏ కార్యక్రమాలు చేయకూడదంటూ హుకుం జారీ చేస్తుండగా విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు బాలా రమేష్‌బాబు శిబిరం వద్దకు వచ్చి తెదేపా నాయకుల దౌర్జన్యాన్ని అడ్డుకున్నారు. ఇంతలో పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపు చేయగలిగారు. తెదేపా నాయకులు తొలగించిన షామియానాల మీదనే కూర్చొని వైకాపా నాయకులు నిరసన వ్యక్తం చేశారు. క్రమంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రిలే దీక్షలో పాల్గొన్నారు. వీరికి పోటీగా తెదేపా నాయకులు కూడా నిరసనకు దిగి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులను తోసుకుంటూ తెదేపా నాయకులు, కార్యకర్తలు వైకాపా చేపట్టిన దీక్షా శిబిరం వైపు దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. పోలీసులు ఇరు వర్గాలకు సర్దిచెపుతూ పరిస్థితి ఘర్షణకు దారి తీయకుండా ఆపగలిగారు. అనంతరం వైకాపా నాయకులు దీక్ష విరమించాలంటూ పోలీసులు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న తెదేపా శ్రేణులను వదిలేసి శాంతియుతంగా దీక్ష చేస్తున్న తమను విరమించమనడం భావ్యం కాదని వైకాపా సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, కన్వీనరు సంజీవరాయుడులు పోలీసు అధికారులతో మొరపెట్టుకున్నారు. రెండు గంటల పాటు చేపట్టిన దీక్షా శిబిరం వద్ద వైకాపా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, అర్హతను పాతిపెట్టి..అవినీతికి పట్టం కట్టిన ప్రభుత్వం గద్దె దిగాలంటూ డిమాండు చేశారు. ఏపీ జెన్-జీ వార్‌కు మద్దతుగా తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు. దీక్ష విరమణానంతరం శిబిరం నుంచి ఆ పార్టీ కార్యాలయం వరకు వైకాపా శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఓ తెదేపా నాయకునికి, ఓ వైకాపా ఎస్సీ సెల్ నాయకునికి మీసాలు దువ్వి, తొడలు కొట్టుకొని సవాళ్లు విసురుకోవడం చర్చనీయాంశంగా >> 3

## ఎప్పుడు కూలుతుందో?

- కూలడానికి సిద్ధంగా ఉన్న డిఆర్డిఏ జిల్లా కార్యాలయం
- భయం భయంగా ఉద్యోగుల విధులు
- మరొక భవనంలోకి మారాలని జిల్లా కలెక్టర్ ఆదేశం
- మరమ్మతులకు నిధులు మంజూరైన ప్రారంభం కానీ పనులు



డిఆర్డిఏ జిల్లా కార్యాలయం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

అప్పట్లో ఆ కార్యాలయం భవనం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం. అయితే ప్రస్తుతం ఆ కార్యాలయం మొదటి అంతస్తు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని ఉద్యోగులు భయం భయంతో విధులు నిర్వర్తిస్తున్నారు.. ఇటీవల ఆ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మరొక భవనంలోకి మారాలని లేదా ఇదే భవనాన్ని ఎలాగ ఉందో అలాగే మరమ్మతులు చేసుకోవాలని ఆదేశించారు. మరమ్మత్తుల కోసము ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ నేటికీ పనులు ప్రారంభించకపోవడం గమనార్హం.

జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ పీడీ జిల్లా కార్యాలయం ఉంది. ఆ కార్యాలయం భవనం దాదాపు రెండు వందల సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పట్లో ఈ భవనంలో మొదటి జిల్లా కలెక్టర్ థామస్ మన్రో క్యాంపు ఆఫీసు, నివాసం ఉండేది. అయితే ఆ భవనంలో >> 3

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జీపు జాత



సమావేశంలో మాట్లడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

**బుక్కరాయసముద్రం ఆగస్టు 6 ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం శింగనమల నియోజక వర్గంలోని బుక్కరాయసముద్రంలో జీపుజాతను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, జాఫర్, రాజారెడ్డి, మల్లికార్జున, నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి రామక్రిష్ణ ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళలర్పించారు. ఈ సమావేశం నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వారు మాట్లడుతూ జీపుజాత ఆగస్టు 6 నుండి 15వరకు జిల్లా వ్యాప్తంగా జీపు జాతాలు నిర్వహించి 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు వాటి పరిష్కారానికి ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన డిమాండ్ల హంద్రీ-నీవా కాలువ పిల్లకాలువ పనులుచేపట్టి ఆయ కట్టుకు నీరందించి రైతులను ఆదుకోవాలి, హంద్రీ-నీవా నుండి రాగులపాడు దగ్గర ఉపకాలువలు ఏర్పాటుచేసి వజ్రకరూరు, గుంతకల్లు చెరువులు, కుంటలు చెక్‌డ్యామ్‌లను నీటితో నింపాలి, హెచఎల్‌సీ కాలువ >> 3

02ATP05_02ATP05.qxd 06-08-2026 PM 10:34 Page 1



# మెగా డీఎస్సీ అభ్యర్థులతో

### ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ముఖాముఖి

**మడకశిర టౌన్ ఆగస్టు 6 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న రాజు, తిప్పేస్వామి

మడకశిర నియోజకవర్గంలో డీఎస్సీ-2025 అభ్యర్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గురువారం మడకశిర ఎమ్మెల్యే, టి.టి.డి. బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ నియామకాలపై గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరియు ఆ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులకు వివరించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ-2025 ఉద్యోగ అర్హత సాధించిన 170 అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెగా డీఎస్సీ నియామకం పై సిబిఐ విచారణ చేపట్టాలి

### వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్

### కూటమిపాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో వైఎస్ఆర్సీపీ శ్రేణులు

**రాయదుర్గం టౌన్ ఆగస్టు 6 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రెండేళ్ల పాలనలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకంగా, పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు. యువజన విభాగ నాయకులు, విద్యార్థి విభాగ నాయకుల ఆధ్వర్యంలో వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. చేపట్టారు. మెగా డీఎస్సీ పేరుతో అర్హులైన అభ్యర్థులకు మోసం చేసి అర్హత లేని అభ్యర్థులకు డబ్బుతో నియామకాలు జరపడంపై మండిపడ్డరు. రాజకీ యబాధ్య తవహిస్తూ విద్యాశా ఖమంత్రి లోకేష్ తనపదవికి రాజీనామా చేసి స్వతం త్రవిచారణకు యుద్ధం కావాలన్నారు. ఏళ్లతరబడి చదివి, కోచింగ్ తీసుకుని, పరీక్షలకు సిద్ధమవుతు న్నయువ తఉక్కఅవకాశంకోసం ఎదురుచూస్తోంది. వారికి ఉద్యోగాలపై, నియామకాలపై, ప్రభు త్వహామీలపై విశ్వాసం ఉండాలి. ఎన్నిక లసమయంలో ఇచ్చినహామీలను అమలు చేస్తూ అర్హులై ననిరుద్యోగులకు నెలకు ..3,000 భృతి ఇవ్వాలన్నారు. విచార ణచేపట్టి,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుద లచేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. నిరుద్యోగభృతి వెంటనేఅమలు చేయాలని పేర్కొన్నారు. పోరాటం యువతభవిష్యత్తు కోసం. విద్యార్థు లహక్కు లకోసం. ప్రజలకు ఇచ్చినహామీలుఅమలు కావాలని కోరుతూ జరుగుతు న్నప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాల శిల్ప, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి మేకల శీన, అంజిరెడ్డి , మాజీ కౌన్సిలర్లు శారద, లావణ్య, గోవిందరాజులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి టి పి గోవిందు, నాయకులు సోడా శివ, రఘురాం, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ కార్యక్రమం

### పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

### తహశీల్దార్ రజాక్ వలి



తహశీల్దార్ రజాక్ వలి

**గుమ్మఘట్ట ఆగస్టు 06 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని గుమ్మఘట్ట తహశీల్దార్ రజాక్ వలి తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తహశీల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు గురువారం ఏర్పాటు చేయబడిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....గత జూలై నెలలో గుమ్మఘట్ట మండలానికి సంబంధించిన అందిన మొత్తం పదమూడు అర్జీలకు గాను రెండు అర్జీలను పరిష్కరించినట్లు వెల్లడించారు. పట్టా భూముల్లోని మిగులు భూముల సమస్యలు, వెబ్‌ల్యాండ్ సవరణలు, అలాగే సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించే అధికారాన్ని ప్రస్తుతం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓకు అప్పగించినట్లు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రజాక్ వలి విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల సానిటేషన్ సమస్యపై కలెక్టర్, ఎమ్మెల్యే తక్షణ స్పందన



గురుకుల పాఠశాలను సందర్శించిన తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్

**కణేకల్ ఆగస్టు 06 ప్రభాతవార్త**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సానిటేషన్ సమస్యపై వార్త వెలువడిన వెంటనే జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించినట్లు నాయకులు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలను సందర్శించి అక్కడి వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. అనంతరం సమస్యలపై పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో కాంట్రాక్టర్లు ఉప్పునీరు రావడంతో బోరు వినియోగానికి పనికిరాకపోవడం వల్ల ప్రస్తుతం తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. పాఠశాల సమీపంలో కొత్త బోరు వేస్తే మంచినీరు లభించే అవకాశం ఉందని, ఇదే శాశ్వత పరిష్కారమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే పాఠశాలలో సానిటేషన్ కార్మికులకు గత ఆరు నుంచి ఏడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో శుభ్రత పనులు సక్రమంగా నిర్వహించలేకపోతున్నారని ప్రిన్సిపాల్ వివరించినట్లు చెప్పారు. పరిస్థితుల దృష్ట్యా సిబ్బందికి వ్యక్తిగతంగా డబ్బులు ఇచ్చి శుభ్రపరిచే పనులు చేయిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపినట్లు పేర్కొన్నారు. సానిటేషన్ కార్మికుల వేతనాల సమస్యను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, జిల్లా కలెక్టర్‌తో చర్చించి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# బాలికలే భవిష్యత్తు కార్యక్రమాన్ని

### అన్ని శాఖల వారు దిగ్విజం చేయండి

### : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



జిల్లా స్థాయిలో బాలికలే భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి (వైద్యం) ఆగస్టు 06 ప్రభాతవార్త**

బాలికల విద్య, సాధికారత, వ్యక్తిత్వ వికాసం ఉన్నత కెరీర్ అవకాశాలపై సంపూర్ణ అవగాహన కల్పించే లక్ష్యంతో చేపడుతున్న జిల్లా స్థాయి బాలికే భవిష్యత్త కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో దిగ్విజయం చేయాలని, గురువారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు ఈ కార్యక్రమ నిర్వహణ సన్నాహాల పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నాణ్యమైన విద్యతో పాటు బాలికల లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, మానసిక దృఢత్వం, భవిష్యత్ ఉపాధి కెరీర్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. మహిళా శిశు సంక్షేమం, విద్య, వైద్యారోగ్య, సంక్షేమ శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని మోడల్ గా నిర్వహించాలి. ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర ముఖ్య వ్యక్తి గా హాజరై విద్యార్థులను వ్యక్తిత్వ వికాసం, లక్ష్య సాధన, ఒత్తిడి నిర్వహణ, కెరీర్ ప్లానింగ్, అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పిస్తారు. ఈ జిల్లా స్థాయి బాలికే భవిష్యత్తు కార్యక్రమం 11.08.2026 తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (ఐసీడీఎస్) ప్రమీల తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సువర్ణ (ఆర్‌డీఓ), ప్రమీల ప్రాజెక్టు డైరెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ, కిష్టప్ప జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ), డాక్టర్ ఫిరోజ్ బేగం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి. ఐ పిఆర్ ఎడి భరత్ కుమార్ రెడ్డి, మహేష్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి. గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రామ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రీసర్వే పేరుతో రైతులకు అన్యాయం చేయొద్దు

### కరిగానిపల్లి గ్రామ సభలో రెవెన్యూ అధికారులను నిలదీసిన రైతులు

**కుందుర్పి ఆగస్టు 6 ప్రభాతవార్త**

కుందుర్పి మండల పరిధిలోని కరిగానిపల్లి గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామ సభలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. రీసర్వే ప్రక్రియలో జరిగిన లోపాలు, భూముల విస్తీర్ణంలో తేడాలు, సరిహద్దుల నమోదులో జరిగిన పొర పాట్లు, రైతుల అభ్యంతరాలను పట్టించుకోకపోవడం వంటి అంశాలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పారదర్శకంగా రీసర్వే నిర్వహించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసింగల్వీండోఅధ్యక్షులు, చిత్రలింగప్ప, మాజీ సర్పంచ్, లింగప్ప, తిప్పేస్వామి, నాగేంద్ర, రైతులు ధనుంజయ, శిగన్న, హనుమంత, రాజప్ప, ఈర గుండి, చిక్కబొమ్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప ఫీల్డ్ అసిస్టెంట్ బి ఎర్ర స్వామి మృతి

**బెలుగుప్ప ఆగస్టు 6 ప్రభాతవార్త**





బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో రాంజీ ఉపాధి హామీ పనులును కల్పించే ఫీల్డ్ అసిస్టెంట్ బి ఎర్ర స్వామి ఉదయం 10 గంటలకు అనారోగ్యంతో మృతి మృతి చెందాడని అతను భార్య అంజనమ్మ తెలిపారు ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే అధికారులు మృతి దేహాన్ని పూలమాలతో నివాళులర్పించి ఆర్థిక సహాయం గా 31 వేల రూపాయలను మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణ టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బెలుగుప్ప గ్రామంలో ఉపాధి హామీ పనులకు ప్రతి ఒక్కరికి కార్మికుడికి పని కల్పించేవాడు అందరితో చనువుగా ఉండేవాడు కుటుంబానికి పెద్దదిగా కోల్పోయాడని అతను భార్య కుమారులు శోభసముద్రంలో నిండిపోయారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున పెద్ద తిప్పయ్య కార్యాలయంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ రాజగోపాల్‌నాయుడుపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**చిలమత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

హిందూపురం వన్‌టౌన్ సిఐ రాజగోపాల్‌నాయుడుపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యత నాయకులు, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్యత నాయకులు, సిఐటియు నాయకులు వెంకటేష్, రామచంద్ర మాట్లాడుతూ పరిగి మండలం బీచగానిపల్లికి చెందిన గర్భవతి రమ్యశ్రీ మృతి ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరిన హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణపై సిఐ రాజగోపాల్ నాయుడు దురుసుగా ప్రవర్తించి దాడి చేయడం ఖండనీయమన్నారు. న్యాయవాదుల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాలరాసే విధంగా వ్యవహరించిన అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి సిఐని సస్పెండ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు డిప్యూటీ తహశీల్దార్ షాషావలికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నప్పయ్య, వేణు, కొర్లకుంట నరేంద్ర, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీత

**గుత్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



సునీత

గుత్తి పట్టణానికి చెందిన సునీతను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. హైదరాబాద్‌లో మందకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ మహిళా సమైక్య జాతీయ కార్యవర్గ సమావేశంలో గుత్తికి చెందిన కొమ్మూరి సునీత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చినందుకు పద్మశ్రీ మందకృష్ణ, జాతీయ నాయకురాలు తబితకు కృతజ్ఞతలు తెలిపారు.

# డిఎస్సీ అక్రమాలపై లోకేష్ రాజీనామా చేయాలి

### ప్రారంభమైన వైసీపీ దీక్షలు




రిలే దీక్షలు దృశ్యం

**హిందూపురం ఆగస్టు 6 ప్రభాతవార్త**

2025 డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు పై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ప్రారంభమైన క్రమంలో హిందూపురంలోని ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద రిలే దీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ



మీడియాతో దీపికా వేణు రెడ్డి

వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో మెరిట్ లిస్ట్ ప్రకటించకుండా దగాడిఎస్సి మార్చాలని తీవ్రంగా ఆరోపించారు. నష్టపోయిన డీఎస్సీ విద్యార్థులకు మద్దతుగా వైయస్సార్ పార్టీ నాలుగు రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబివుల్లా, మహిళా అధ్యక్షురాలు నాగమణి, బాలాజీ మనోహర్, కన్వీనర్లు రాము, నిసార్, రామకృష్ణారెడ్డి, అంజన రెడ్డి, వాల్మీకి లోకేష్, శ్రీరాంరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామసభ అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప ఆగస్టు 6 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో స్థానిక వన్నూరు స్వామి కట్టమీద రీ సర్వే గ్రామసభ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రీ సర్వే తాసిల్దార్ గురుబ్రహ్మ మాట్లాడుతూ బెలుగుప్పలో రైతులకు సంబంధించిన భూములలో చెక్కుబందులు కేటాయించి రీ సర్వే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారు గ్రామంలో ఉండే రైతులు అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకోకుండా చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసి రైతులుకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున పెద్ద తిప్పయ్య లాలానాయక్ శంకర్ రెడ్డి రామాంజనేయులు రాజశేఖర్ వీఆర్వో ప్రదీప్ సర్వే అధికారి వినోద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాహనాల బహిరంగ వేలం

### కర్ణాటక మద్యం కేసుల్లో పట్టుబడ్డ 8 వాహనాలు వేలానికి..

### ఆసక్తి గల వారు ఆధార్, పాన్‌తో హాజరు కావాలి

**శెట్టూరు ఆగస్టు 6 ప్రభాతవార్త**



ఎస్ఐ సుమన్

శెట్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కర్ణాటక మద్యం కేసుల్లో స్వాధీనం చేసుకున్న 7 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో రిక్షాను ఈ నెల 7వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు శెట్టూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వేలం కార్యక్రమం ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్, అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. వేలంలో పాల్గొనదలిచిన వారు శుక్రవారం ఉదయం శెట్టూరు పోలీస్ స్టేషన్‌కు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులు తీసుకురావడంతో పాటు రూ.3,000 డిపాజిట్ చెల్లించి టోకెన్ నంబర్ పొందాల్సి ఉంటుంది. వేలంలో అత్యధిక ధరకు వాహనం పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం వెంటనే వేలం మొత్తాన్ని చెల్లించి వాహనాన్ని స్వాధీనం చేసుకోవచ్చని పోలీసులు తెలిపారు. ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యస్ఐ సుమన్ సూచించారు.

# వీరభద్రస్వామి హుండీ ఆదాయం రూ.3.71 లక్షలు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం శాశ్వత హుండీని గురువారం లెక్కించారు. గత మూడు నెలల కాలానికి గాను హుండీ ద్వారా 3,71,842 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంహెచ్ నరసింహమూర్తి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని జిల్లా దేవదాయశాఖ అధికారి బి.నరసింహారాజు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కంచిసముద్రం నరసప్ప, అంగడి అంజినప్ప, వై.వి. త్రివేణి, పుష్పలతలతో పాటు ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బీసీలకు రక్షణ కరువైంది..!

- దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, అక్రమ కేసులు అధికమయ్యాయి
- అంబేద్కర్ రాజ్యాంగం బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలో బీసీలకు రక్షణ కరువైందని, బీసీలపై దౌర్జన్యాలు, భూఆక్రమణలు, అక్రమ కేసులు అధికమయ్యాయని ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, బీసీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు డిష్ సురేష్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ తదితరులు వాపోయారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలపట్ల దుర్మార్గమైన పాలన కొనసాగుతోందన్నారు. నియోజకవర్గంలో మంత్రి పయ్యావుల కేశవ్ అండదండలతో కొందరు టీడీపీ నాయకులు బీసీల వ్యక్తిగత ఆస్తులను ఆక్రమించుకోవడానికి తెగబడుతున్నారని ఇదేమని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని గ్రామస్థాయి వైఎస్సార్‌సీపీ కార్యకర్త మొదలు రాష్ట్రస్థాయి వరకు బీసీ నాయకులపై కేసులు పెట్టి వేదిస్తున్నారని వాపోయారు. నియోజకవర్గంలో కురుబ గోవిందు, పాల్తూరు వన్నూరుస్వామి, బూదగవి ధనుంజయల భూములను కబ్జా చేయాలని టీడీపీ నాయకులు యత్నిస్తున్నారన్నారు. ఇందుకు వ్యతిరేఖంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధర్నాకు పిలుపునిస్తే పోలీసులతో అడ్డుకోడంతోపాటు 41 మందిపై అక్రమ కేసులు బనాయించారని మండిపడ్డారు. అంతేకాకుండా నైతిక విలువలు, అర్హత లేని వారితో మాజీ ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలు చేయిస్తున్నారని ఇలాంటి దిగజారుడు రాజకీయాలు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ చేయదన్నారు. ఈ సమావేశంలో నాయకులు బూదగవి ధనుంజయ, జోగి హనుమంతు, నాగరాజు, మల్లెల జగదీష్, శీనా, మల్లి, జేసీబీ రామకృష్ణ, వడ్డే ఆంజినేయులు, రాకెట్ల రాజా, అనీల్, మారేష్, జగదీష్, మహానంది, చిన్నభీమా, లాలుస్వామి, బాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద
- ఉరవకొండలో ప్రారంభమైన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు
- నేడు జరిగే పోటీలను తిలకించనున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



క్రీడాకారులను పరిచయం చేసుకొంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, ఎంఈవో-2 బి.రమాదేవి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, డీఎస్ఏ జూడో కోచ్ అలీ, ఎస్.కె.ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న అనంతపురం స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026 నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు గురువారం పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల



బాలికల కబడ్డీ జట్లతో ముఖ్య అతిధులు

క్రీడామైదానంలో ప్రారంభంకాగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలిరాగా తొలిరోజు వారికి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు జరిగిన పోటీల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రతిభను కనబర్చారు. ఖోఖో బాలురు, బాలికల విభాగాల్లో ఉరవకొండ, వజ్రకరూరు మండలాల జట్లు ఫైనల్స్‌కు చేరగా, కబడ్డీ బాలురు, బాలికల విభాగాల్లో వ జ్రకరూరు, కూడేరు జట్లు ఫైనల్స్‌కు అర్హత సాధించాయని నియోజకవర్గ క్రీడల కోఆర్డినేటర్ సి.మారుతీ ప్రసాద్ తెలిపారు. ఫైనల్స్ పోటీలు శుక్రవారం జరుగుతాయని పోటీలను తిలకించడానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విచ్చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమాల్లో వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనంత స్పోర్ట్స్ మీట్‌లో దురదకుంట హాకీ జట్ల హవా

### బాలురు, బాలికల విభాగాల్లో ప్రథమ స్థానం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త**



విద్యార్థులను శాలువాలతో సన్మానిస్తున్న

అనంత స్పోర్ట్స్ మీట్ 2026లో దురదకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు హాకీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆగస్టు 5న కళ్యాణదుర్గం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన హాకీ పోటీల్లో బాలురు, బాలికల విభాగాల్లో దురదకుంట పాఠశాల జట్లు ప్రథమ స్థానాలు సాధించి ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. పోటీల ప్రారంభం నుంచే దురదకుంట జట్లు సమన్వయంతో కూడిన ఆటతీరును ప్రదర్శించాయి. అద్భుతమైన పాసింగ్, గోల్‌కీపింగ్, జట్టు సహకారంతో ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చెలాయించి విజేతలుగా నిలిచాయి. రెండు విభాగాల్లోనూ ప్రథమ స్థానాలు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. విజేతలైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించి శాలువాలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని, ఇదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

# నెట్ జీరో హెల్తీ క్యాంపస్ రివ్యూ మీటింగ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ నందు డిపిఆర్‌సి మీటింగ్ హాల్‌లో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 26 మండలాలు నందు 46 గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్‌లో అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ కంపోస్ట్ బిట్, కమ్యూనిటీ సోక్ పిట్ ప్రతి ఇన్స్టిట్యూట్‌లో పిట్టింగు, ప్లాంటింగ్ కంప్లీట్ చేయవలెనని విజయలక్ష్మి సిఇఓ జడ్పి ఆదేశించారు. పిట్టింగ్ ప్లాంటింగ్ కంప్లీట్ అయ్యిన ఇన్స్టిట్యూషన్స్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ సోక్ పిట్ కమ్యూనిటీ కంపోస్ట్ పిట్ ఎస్టిమేషన్స్ త్వరగా పంపాలని ఆదేశించారు. వి.సలీమ్ బాషా, పిడి డిడబ్యూ ్యుఎంఎం ప్రతి మండలము, ప్రతి ఇన్స్టిట్యూట్‌లో రివ్యూ చేశారు. నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 26 మండలాలు సంబంధించిన వి.బి.జి రామ్ జీ (ఉపాధి హామీ పథకం) ఏపీవోలు ఈసీ సమావేశానికి హాజరు కాగా, డిడి సోషల్ వెల్ఫేర్, డిడి బీసీ వెల్ఫేర్ కుష్బూ కొఠారి, ఎన్‌జెడ్‌హెచ్‌సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు హాజరయ్యారు.

# ఆసరా పథకం ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు ఒక వరం లాంటిది

## - జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్



ఆసరా యోజన పథకం మెంబర్‌షిప్ దరఖాస్తుల కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని దాదాపు నాలుగు లక్షల మంది ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం కర్ణాటక రాష్ట్ర ఛాయాచిత్ర, వీడియో గ్రాఫర్ కోసం సంఘం ప్రవేశపెట్టిన ఆసరా యోజన పథకం ఒక వరం లాంటిదని జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పావగడ పీడబ్ల్యుడి గెస్ట్ హౌస్‌లో మెంబర్‌షిప్ నమోదు కార్యక్రమం సందర్భంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు సంఘంలో రూ.110 నమోదురుసుం చెల్లించి మెంబర్‌షిప్ తీసుకోవాలన్నారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పని ఒత్తిడితోను లేక అనారోగ్యంతోనో వేరే ఇతర కారణాలతో మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలోపు లక్షరూపాయల పరిహారాన్ని చెల్లిస్తామన్నారు. ఫోటోగ్రాఫర్ల వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల అభ్యున్నతి కోసం సంఘం తీసుకుంటున్న వివిధ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ ,రాష్ట్ర డైరెక్టర్ నవీన్, జిల్లా డైరెక్టర్ నవీన్, రఘు, పావగడ తాలూకా అధ్యక్షులు హెచ్ తిమ్మరాజు కార్యదర్శి పి.టి.చంద్రశేఖర్, అమర్, పరమేష్, తిరుమలేష్, వెంకటేష్ తదితరులున్నారు

# నేటి నుంచే శిక్షణ తరగతులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

వి.బి.జి.రామ్.జి చట్టం2025గురించి స్థానికసంస్థల ప్రజా ప్రతినిధులకు జిల్లాపరిషత్ ప్రాదేశిక, మండలపరిషత్ అధ్యక్షుల అధ్యక్షతలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు డ్వామా పీడీ సలీంబాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల ఉపాధ్యకులు, యం.పి.టి.సి.సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యులు, గ్రామా పంచాయితీ ప్రత్యేక అధికారులకు డివిజన్ వారీగా ఆయా తేదీలలో శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల ఆధ్వర్యములో జయప్రదం చేయాలని కోరారు. గురవుఆరం అనంతపురం డివిజన్లోని 12 మండలాల్లో 313 మందికి ఆ మండలాల్లో, 11న కళ్యాణ్ దుర్గం డివిజన్‌లోని 11 మండలాల్లో ఉన్న 261 మందికి ఆ మండలాల్లో , 12న గుంతకల్ డివిజన్‌లోని 8 మండలాల్లో ఉన్న 195 మందికి ఆ మండలాల్లో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.

# బాలుర గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

జిల్లాలోని గుంతకల్లులో (బాలికల పాఠశాల), ప్రారంభం కానున్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎం.జే.పి.ఏ.పి.బి.సి.డబ్ల్యూ.ఆర్ బాలుర గురుకుల పాఠశాల కుందుర్పి ప్రిన్సిపాల్ కన్వీనర్ జి.అస్రత్ వలి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల ప్రారంభం అవుతుందని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగష్టు 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు గడువు ముగిసిన అనంతరం ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబడవని పేర్కొన్నారు. అర్హులైన వారికి డెమో నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. అభ్యర్థులు స్వయంగా తమ దరఖాస్తుతో కన్వీనర్ ప్రిన్సిపాల్ ఎం.జే.పి.ఏ.పి.బి.సి.డబ్ల్యూ.ఆర్ బాలుర గురుకుల పాఠశాల కళ్యాణదుర్గం, కుందుర్పి, చిరునామాలో సంప్రదించాలన్నారు.

# త్రిమూర్తులలా అవతరించిన ఓ..! ఉపాధ్యాయుడు..!!

**నార్పల ఆగస్టు 06 ప్రభాతవార్త**

నార్పల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కి అతి దగ్గరలో ఉన్న ప్రముఖ ప్రైవేట్ పాఠశాల లో త్రిమూర్తులలా అవతరించిన ఓ..! ఉపాధ్యాయుడు..!! వివరాల్లోకి వెళితే ప్రభుత్వ నియమ నిబంధనలకు మాకు లేవంటూ ఓ ప్రైవేట్ యాజమాన్యం పిల్లల భవిష్యత్తుపై వేడు వేస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన ఓ ప్రముఖ ప్రైవేట్ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు త్రిమూర్తులు అవతరించాడు అన్నది నగ్నసత్యం. పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు మ్యాస్ టీచర్ ఆ ..? సోషల్ టీచర్ ఆ .? లేక స్కూల్ హెడ్మాస్టర్ ఆ..? అన్నది తెలియాల్సి ఉంది. స్కూల్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడికి వారానికి దాదాపు 6 నుంచి 10 పిరియాడ్స్ మాత్రమే ఉండాలి.కానీ వారానికి 20 నుంచి 30 పీరియడ్స్ ఉంటే (రూల్ వైలేషన్ ) విద్యార్థుల చదువుల నాణ్యత పై వేటు పడుతుందని తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. టెన్త్ క్లాస్ లో మ్యాథ్స్ అండ్ సోషల్ సబ్జెక్ట్ చాలా ముఖ్యమైనవి.ఈ సబ్జెక్ట్స్ లో బోధన తక్కువగా లభిస్తే విద్యార్థులకు ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ లో రిజల్ట్స్ తక్కువగా వస్తాయన్నారు. టెన్త్ క్లాస్ ఉన్న ప్రైవేట్ స్కూళ్లకి బి.వీ ల్బీ.వ్వి. 1 ప్రకారం ఒక సబ్జెక్టుకి అర్హత కలిగిన ఒక టీచర్ మాత్రమే ఉండాలి. రూల్స్ వైలేషన్ చేసి హెడ్మాస్టర్ మరియు అదనపుగా రెండు సబ్జెక్ట్స్ డీల్ చేస్తే విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ఒక ఉపాధ్యాయుడు చేత ఇన్ని రకాలైన విధులు నిర్వహిస్తుంటే మాకు ఏం పట్టనట్టు గాడ నిద్రలో ఉన్నతాధికారులు. ఇటువంటి వాటిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటువంటి వాటిపై చర్యలు తీసుకొని ఎడల మీ వార్త దినపత్రిక లో పూర్తి వివరాలతో మీ ముందుకు వస్తుంది.

# రహదారిపై పెరిగిన కంపచెట్లు.. ప్రమాదాల ముప్పు

## చర్యలు తీసుకోవాలని వాహనదారుల విజ్ఞప్తి..



కల్లూరు-కొప్పలకొండ ప్రధాన రహదారిపై ఏపుగా పెరిగిన కంపచెట్లు..

**గార్లదిన్నె, ఆగస్టు 06 ప్రభాతవార్త**

గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామం నుంచి ముంటిమడుగు, కేశవాపురం, కొప్పలకొండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై కంపచెట్లు విపరీతంగా పెరిగి రహదారిపైకి వాలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి వెడల్పు తగ్గిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. ఈ మార్గంలో ప్రతిరోజువిద్యార్థులు, రైతులు, ఉద్యోగులు,గ్రామస్తులు అధికసంఖ్యలో ప్రయాణిస్తుంటారు. అయితే రహదారికిఅడ్డంగా పెరిగిన కంపచెట్ల కారణంగా ఎదురుగావచ్చే వాహనాలుకనిపించక ప్రమాదకరపరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికే పలుమార్లు స్వల్ప ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.వర్షాకాలంలో కంపచెట్లు మరింత విస్తరించి రహదారిని ఆక్రమించే అవకాశం ఉందని,పెద్ద పెద్ద ప్రమాదాలు జరగకముందే రహదారి పక్కన పెరిగిన కంపచెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఐవీఆర్ఎస్ ద్వారా అర్జీదారుల అభిప్రాయాలు సేకరిస్తున్న ప్రభుత్వం..

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి..

## తహసీల్దార్ బండారు ఈరమ్మ..



మాట్లాడుతున్న తహసీల్దార్ బండారు ఈరమ్మ..

**గార్లదిన్నె, ఆగస్టు 06 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల 5వ తేదీన పీజీఆర్ఎస్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు గార్లదిన్నె తహసీల్దార్ బండారు ఈరమ్మ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు.జనవరి నెల నుంచి ఇప్పటి వరకు గార్లదిన్నె మండలంలో మొత్తం 444 పీజీఆర్ఎస్ అర్జీలు నమోదు కాగా, వాటిలో 235 అర్జీలను పరిష్కరించామని, 137 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కొత్తగా సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ ద్వారా డిపట్టాలు ఇవ్వాలని 32 మంది, అలాగే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని 50 మందికిపైగా దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. రహదారులు, భూ హద్దులు తదితర సమస్యలకు సంబంధించిన 95 అర్జీలు కూడా వచ్చినట్లు వెల్లడించారు. రీఓపెన్ అయిన అర్జీలను సైతం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఇంకా పెండింగ్‌లో ఉన్న కొన్నిసమస్యలు ఆర్డీవోస్థాయిలో పరిష్కారం కానున్నాయని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఐవీఆర్ఎస్‌కాల్స్‌ద్వారా అర్జీదారులను సంప్రదించి సమస్య పరిష్కారమైందా లేదా తెలుసుకుంటూ, 1 నుంచి 5 వరకు రేటింగ్ ఇవ్వాలని కోరుతూ అభిప్రాయాలు సేకరిస్తోందని తహసీల్దార్ ఈరమ్మ వివరించారు.

# గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

**రాప్తాడు,ఆగస్టు 6 ప్రభాతవార్త**



అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవం

చిన్నపిల్లలను తప్పనిసరిగా ప్రీ స్కూల్ లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి పేర్కొన్నారు. గురువారం రాప్తాడు మండలంలోని పాలచెర్ల భోగినేపల్లి రామినేపల్లి మరియు గొందిరెడ్డిపల్లి అంగన్వాడీ సెంటర్లలో ప్రపంచ తల్లిపాల వారోత్సవంను నిర్వహించారు. ముందుగా అంగన్వాడీ టీచర్లు బాలింతలు గ్రామ మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపల తల్లి ముర్రుపాలు పట్టాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలు అని మరియు తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారం అని అన్నారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలి.ఏ ఇతర పాలు పట్టకూడదని తెలియజేశారు.తల్లి పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ రాదన్నారు. గర్భవతులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టార్2 సూపర్వైజర్ శ్రీ వాణి అంగన్వాడీ టీచర్లు మంజుల శ్రీదేవి రామేశ్వరి లక్ష్మీదేవి ఈశ్వరమ్మ ఓబులమ్మ వరలక్ష్మి ఆశా వర్కర్లు రామాంజనమ్మ లక్ష్మీదేవి ఆయాలు నాగలక్ష్మి లక్ష్మీదేవి గ్రామ బాలింతలు మహిళలు పాల్గొన్నారు.

# టెట్‌కు 63 మంది గైర్హాజరు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

జిల్లాలో బుధవారం నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఈఓ కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా వెలువరించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. జిల్లాలో మొత్తం 6 పరీక్ష కేంద్రాలలో రెండు సెషన్స్‌లకు ఉదయం 9:30 నుంచి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:00 గంటల వరకు నిర్వహించినట్లు వెలువరించారు. పరీక్షకు మొత్తం 1024 మంది అభ్యర్థులకుగాను, 961 మంది హాజరు కాగా 63 మంది గైర్హాజరైనట్లు వారు పేర్కొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

# సిపిఐ ఆధ్వర్యంలో జీపు జాత



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సిపిఐ నాయకులు

**మొదటిపేజీ తరువాయి...**మరమత్తు పనులు చేపట్టి ఆధునీకరించి చివరి ఆయకట్టువరకు నీరువ్వాలి,జీడిపల్లి నుండి కుందుర్పి బ్రాచ్‌కెనాల్ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులు నింపాలి,బైరవానితిప్ప ప్రాజెక్టుక్‌కు హంద్రీ నీవా నీరు అందించాలి.పిఎబిఆర్ కుడి కాలువద్వారా 49 చెరువులకు పూర్తిగాప్రతీ సంవత్సరం హంద్రీనీవా నీరు,రైతులకు రెండు లక్షల రుణమాఫీచేసి రైతులకు కొత్తరుణాలు ఇవ్వాలి,ఉచిత పంటభీమా పథకాన్ని పునరుద్ధరణచేయాలి,పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి,అనంతపురం జిల్లాలో పంటల ఆధారిత పరిశ్రమలు కల్పించాలి,అన్నదాత సుఖీభవ యాభైవేల రూపాయలు ప్రతి రైతుకు ఇవ్వాలి,మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా అమలుచేయాలి, ప్రతికూలికి రోజు వేతనం 700 రూపాయలు ఇచ్చియేడాదిలో 200రోజులు పనికల్పించాలి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండుచేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కార్యవర్గసభ్యులు రామక్రిష్ణ, సంజీవప్ప, కేశవరెడ్డి, పద్మావతి, లింగమయ్య, రమేష్, రాజేష్, మండల కార్యదర్శి రామక్రిష్ణ,రాము,ఆనంద్ పాల్గొన్నారు.

# 151 పరుగులతో కడప జట్టుకు వాల్ కట్టిన వాసుదేవరెడ్డి

## - ఐదు వికెట్లు తీసి చిత్తూరును కూల్చిన మల్లికార్జున

**అనంతపురం సిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త**



వాసు దేవరెడ్డి



మల్లికార్జున

ఆర్డిటి క్రీడా మైదానంలో జరుగుతున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్‌లో 151 పరుగులు సాధించి కడప బ్యాట్స్‌మెంట్ వాసుదేవ రెడ్డి జట్టుకు వాల్‌గా నిలబడగా, మరో మ్యాచ్ లో ఐదు వికెట్లు తీసి అనంతపురం జట్టు బౌలర్ మల్లికార్జున చిత్తూరు జట్టును కుప్ప కూల్చారు. ఏసిజి మైదానంలో అనంతపురం-చిత్తూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకుంది. చిత్తూరు జట్టులో తేజా రెడ్డి 54 పరుగులు, మహాదేవరాయుడు 44 పరుగులు సాధించగా అనంతపురం బౌలర్ మల్లికార్జున చెలరేగి ఐదు వికెట్లు తీయడంతో 196 పరుగులకే చిత్తూరుజట్టు ఆల్‌ఔట్‌గా నిలిచింది. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన అనంతపురం జట్టు 17 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి తొలిరోజు ఆట ముగిసే సమయానికి 69 పరుగుల వద్ద నిలిచింది. మరో గ్రౌండ్‌లో కడప-నెల్లూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప బ్యాట్స్‌మెన్ వాసుదేవరెడ్డి 22 ఫోర్లు, 4 సిక్సులతో చెలరేగి 151 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. అదే విధంగా హరీఫ్ బాషా 7ఫోర్లు, ఒక సిక్సుతో 37 పరుగులు సాధించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు కోల్పోయి 339 పరుగులను కడప జట్టు సాధించింది. ఏసిఏ ఏడిసిఏ ప్రతినిధులు మ్యాచ్‌లను పర్యవేక్షించారు.

# అడ్డంకులు దాటి..సంఘటితాన్ని చాటి..!



వైకాపా జెండా..అజెండా చేతబూని నిరసన వ్యక్తం చేస్తున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు



దీక్షా శిబిరం నుంచి వైకాపా కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ

**మొదటిపేజీ తరువాయి...**మారింది. వైఎస్సార్ సర్కిల్ మీదుగా సాగిన ఈ ర్యాలీలో డీఎస్సీ అక్రమాలకు లోకేష్ రాజీనమా చేయాలంటూ, సీఎం



డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన వైకాప శ్రేణులు దీక్ష విజయవంతమైనందుకు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకురాలు పెద్దపేట లక్ష్మీదేవి, నాయకులు పద్మనాభరెడ్డి, తలారి నాగేష్, తెల్లాకుల శివప్రసాద్, గుడిపాడు వెంకట్రామిరెడ్డి, చలమారెడ్డి, అశోక్‌రెడ్డి,ఔకు రాజు, కొట్టే వెంకట్రా మిరెడ్డి, రాగులవెంకట్రామిరెడ్డి, ఉమ్మడి రామాంజినేయులురెడ్డి, నిట్టూరు రామాంజినేయులురెడ్డి, పేరం చలపతి రెడ్డి, జయకృష్ణ, శశిభూ షణరెడ్డి, నగరూరు నాగేశ్వరరెడ్డి, రామమోహన్, మోపిరెడ్డి, ఉపేంద్ర గౌడ్, చిన్న వెంకటనాయుడు, రామసుబ్బయ్య, వెన్నపూస కేశవరెడ్డి, వాసుదేవరెడ్డి, కొరపాటి రామకృష్ణారెడ్డి, కొమ్మ ప్రసాద్‌రెడ్డి, పెద్దపేట క్రిష్ణారెడ్డి, తిరుపతి, ఎస్సీ సెల్ నాయకుడు ఆదినారాయణ, బాలగంగయ్య, దేవనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# మెగా కంటి వైద్య శిభిరం పోస్టర్లను ఆవిష్కరించిన బిజెపి నేతలు

**అనంతపురం సిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్‌ను బిజెపి నేతలు ఆవిష్కరించారు. నగరంలోని హౌసింగ్ బోర్డు రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులో ఈ నెల 9న అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపధ్యంలో నగరంలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో గురువారం బిజెపిసెల్స్ రాష్ట్రకన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసులుల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. సేవా దృక్పథంతో అశోక్‌రెడ్డి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆగష్టు 9న ఉచిత కంటి పరీక్షలతోపాటు అవసరమైన వారికి కడప పుష్పగిరి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారు 7093227885 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఎప్పుడు కూలుతుందో?



కూలడానికి సిద్ధంగా ఉన్న మొదటి అంతస్తు లోని స్లాబు

**మొదటిపేజీ తరువాయి...**ప్రస్తుతం డి ఆర్ డి ఎ పీడీ కార్యాలయం ఉంది. అందులో పదుల సంఖ్యలోని ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆ కార్యాలయం మొదటి అంతస్తు హాల్ లో పైన స్లాబు తీర్లు చీలిపోయాయి. దీంతో స్లాబు కూడా కొంచెం వాలింది. అయితే వర్షం వచ్చిన ప్రతిసారి కూడా అక్కడ వర్షపు నీరు కారుతున్నాయి. ఉద్యోగులు లేదా సందర్శకులు బయట నుంచి లోపలికి, లోపలి నుంచి బయటికి రావాలి అంటే ఆ హాలు నుండి రావాలి. అలా వచ్చి వెళ్లే సమయంలో ఉద్యోగులు ఇది ఎప్పుడు కూలుతుందోనని భయం భయంతో వివిధ నిర్వహిస్తున్నారు. అయితే దాదాపు రెండు నెలల క్రితం ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆ కార్యాలయాన్ని తనిఖీ చేసి శిథిలావస్థకు చేరిన భవనంను పరిశీలించారు. ఇలా ఉంటే చాలా ప్రమాదమని, వెంటనే మరొక చోటికి మారాలని, లేదా ప్రస్తుతం భవనం ఎలా ఉందో అదే పద్ధతిలోనే నిర్మించుకోవాలని అధికారులకు ఆదేశించారు. అప్పుడు ఆర్ అండ్ బి, హౌసింగ్, ఆర్కియాలజీ అధికారులు ఆ భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం భవనము ఎలాగ ఉందో అలాగే నిర్మించాలంటే కష్టమని అధికారులు భావిస్తున్నారు. అయితే మరమ్మతుల కోసం నిధులు లేకపోవడంతో మరమ్మతులు చేయడానికి రూ.67 లక్షల మంజూరు చేయాలని జిల్లా నుండి సేర్ప్ రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించారు. ఇందుకు వెంటనే స్పందించి రూ.25 లక్షలను మంజూరు చేస్తూ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు వచ్చి దాదాపు నెల అవుతుంది. అయితే ఇప్పటివరకు మరమ్మత్తుల పనులు ప్రారంభం కాలేదు. ఒకవేళ మరమ్మతుల పనులు ప్రారంభించాలంటే ప్రస్తుతం ఉన్న కార్యాలయాన్ని మరొక భవనంలోకి మార్చాల్సి ఉంది. ఆ పనులు ముగిసిన తర్వాత తిరిగి ఇక్కడికి రావాల్సి ఉంది. అలా మరొక చోటికి వెళ్లాలంటే ఏ భవనంలోకి వెళ్ళాలో కూడా తెలియని పరిస్థితిలో ఉద్యోగులు ఉన్నారు. అయితే ఇప్పటికి మరమ్మతుల పనులు ప్రారంభం కాకపోవడం, తాత్కాలికంగా మరొక భవనం కోసం చూడకపోవడం గమనార్హం. మరోవైపు ఉద్యోగులు మాత్రమే భయం భయంతోనే విధులు నిర్వర్తిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి వెంటనే మరమ్మతుల పనులు ప్రారంభించాలని, పనులు పనులు జరిగేంత వరకు ఉండేందుకు తాత్కాలిక కార్యాలయం కోసం భవనాన్ని వెంటనే చూడాలని ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపైన జిల్లా ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## -విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పికి ఘన సన్మానం



విజిలెన్స్ డిఎస్‌పి ఘనంగా సన్మానిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

**అనంతపురం ఆగస్టు 06 ప్రభాతవార్త**

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి మధుసూధనరావుకు ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప, జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి గోపి తదితరులు కలిసి వినతి చేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించడం పట్ల వారు డిఎస్‌పి శాలువతో సత్కరించి ఘనంగా గురువారం సన్మానించారు.

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

I Kadirisani Upendra S/o Kadirisani Rajagopal R/o D.No.1-208, Rudrampeta, Ananthapur Dist., A.P. Changed my minor child's Name from Kadirisani Kanna to Kadirisani Hethrik Gowd for all records purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము
Ph No : 08554 232444, E-mail: sbi.61058@sbi.co.in

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన RASMECC, అనంతపురము యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన మరియు సదరు బ్యాంకు వద్ద తాకట్టు పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, ఈ క్రింది బకాయిల వసూలు నిమిత్తం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే షరతులపై 07-09-2026న విక్రయించడం జరుగుతుంది. తేది 04-08-2026 నాటికి రూ. 14,70,884/- (అక్షరాలా పద్నాలుగు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు 05-08-2026 తేదీ నుండి వర్తించే వడ్డీతో ఎపాటు అనుషంగిక ఖర్చులు, చార్జీలు మొదలైనవి చెల్లించాల్సి ఉంటుంది. రుణగ్రహీత : శ్రీ పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), తండ్రి: పి.మురళి నాయుడు, డి.నం: 2-97, ఫ్లాట్ నం: 502, 4వ అంతస్తు, 1వ రోడ్డు, 3వ క్రాస్, అనంతపురం.

మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులకు నోటీసు: 1) పెండేల సరస్వతి, భర్త పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), 2) పెండేల తేజశ్వర నాయుడు, తండ్రి పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), 3) పెండేల దీక్షిత, తండ్రి పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), అందరి చిరునామా: డి.నం. 2-97, ఫ్లాట్ నం. 502, 4వ అంతస్తు, 1వ రోడ్డు, 3వ క్రాస్, అనంతపురం.

ఆస్తులకు సంబంధించి కనీస ధర మరియు డిపాజిట్ అడ్వాన్స్ మొత్తం ఈ క్రింది విధంగా వుంటాయి.

| రిజర్వు ధర | ఐయాన డిపాజిట్ (EMD) | బిడ్ పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది మరియు సమయం |
|---|---|---|---|
| రూ. 20,00,000/- | రూ. 2,00,000/- | రూ. 25,000/- | 07-09-2026తేది ఉదయం 11-00 గం॥ల నుండి మధ్యాహ్నం 4-00 గం॥ల వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపు) |

స్థిరాస్తి వివరాలు ఏవైన తెలిసిన భారం ఉంటే వాటి వివరాలు

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనంతపురం పట్టణంలో వార్డు: పాత-2, కొత్త-2, ప్రస్తుత-2; సమీప డోర్ నం. 2-97; టి.ఎస్.నం. 2254 వద్ద "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బిల్డర్స్ అండ్ డెవలపర్స్" వారిచే అభివృద్ధి చేయబడిన "గరుడ హోమ్స్" ప్రాజెక్టులో, మొత్తం 484 చదరపు గజాల లేదా 404.68 చదరపు మీటర్ల స్థలంలో 1050 చదరపు అడుగుల విస్తీర్ణం (కార్ పార్కింగ్ మరియు అన్ని ఉమ్మడి ప్రాంతాలతో సహా) కలిగిన, నాలుగవ అంతస్తులోని (స్టిల్ట్ + గ్రౌండ్ + మొదటి + రెండవ + మూడవ అంతస్తుల పైన) నివాస ఫ్లాట్ నం. 502 నిర్మాణానికి సంబంధించిన అవిభక్త భూ వాటా 17.28 చదరపు గజాలు లేదా 14.45 చదరపు మీటర్లు ఇది. ఈ ఆస్తి కి సంబంధించిన రిజిస్టర్డ్ అమ్మకపు పత్రం డాక్యుమెంట్ నం. 8725/2018, తేదీ: 05-07-2018 ప్రకారం శ్రీ పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), తండ్రి శ్రీ పి. మురళి నాయుడు గారికి చెందినది.

ఎ.సి. 0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాల స్థలం కొలతలు: తూర్పు-పడమర : 66 అడుగులు లేదా 20.12 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 66 అడుగులు లేదా 20.12 మీటర్లు. ఎ.సి. 0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాల స్థలం యొక్క సరిహద్దులు: ఉత్తరం : స్కావెంజర్ లేన్, దక్షిణం: రోడ్డు, తూర్పు: బుక్కపట్నం కామేశ్వర రావు గారి ఇల్లు, పడమర : వెంకట నారాయణ గారి ఇల్లు, నాలుగవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నం. 502 సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం. 501 తర్వాత ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం (ఆకాశం వైపు తెరిచి ఉంటుంది), పడమర : ఫ్లాట్ నం. 503 తర్వాత 6 అడుగుల వెడల్పు గల కారిడార్,

బిడ్డర్లు www.sbi.co.in/web/sbi - in - the - news/auction-notices వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఇ-వేలం యొక్క సమగ్ర నియమ నిబంధనలు మరియు షరతులను పరిశీలించాలని సూచించడమైనది. సహాయం కోసం M/s PSB Alliance, https://baanknet.com హెల్ప్‌లైన్ నం. 8291220220, లేదా ఇ-మెయిల్ ఐడి: support.baank.net@psballiance.com ను సంప్రదించవచ్చు, అలాగే, ఆస్తికి సంబంధించిన ఏవైనా సందేహాల కోసం సోమవారం నుండి శనివారం వరకు పనివేళల్లో చీఫ్ మేనేజర్ మొబైల్ నం. 9438652232, ఇ-మెయిల్ ఐడి: sbi.61058@sbi.co.in లేదా మేనేజర్ మొబైల్ నం. 9493571447 లేదా అధీకృత రికవరీ ఏజెన్సీ, మొబైల్ నం. 9492946359 వారిని సంప్రదించవచ్చును.

తేది : 04-08-2026
స్థలం : అనంతపురము

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము

04ATP13_04ATP13.qxd 06-08-2026 PM 11:09 Page 1



# రుద్రంపేటలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం

**చంద్రబాబు నగర్ లో 35 ఏళ్లుగా ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం.**
**కోటి 44 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన దగ్గుపాటి**


నూతనంగా వేసిన సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.


ప్రజల నివాసాల ముందర వెళుతున్న కాలువను పరిశీలిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, ఆగస్టు 06 ప్రభాతవార్త :**
మెగాడీఎస్సీ, లిక్కర్ స్కామ్‌తోపాటు ఏదైనా చర్చించడానికి సిద్ధమని, వైసిపి చేస్తున్న రిలే నిరాహార దీక్షలను ఎవరు పట్టించుకోవడంలేదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రుద్రంపేట పంచాయతీ, చంద్రబాబునగర్‌లో ఆయన ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక టిడిపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేదగ్గుపాటికి ఘనస్వాగతం పలికారు. చంద్రబాబునగర్‌లో ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికివెళ్లి రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. చంద్రబాబు నగర్ లో 35 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్డుకు పరిష్కారం చూపించారు. నూతనంగా కోటి 44లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. దీనిపై కాలనీవాసులు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేదగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లపాలనపై ప్రజల్లోకి వెళ్తుంటే విశేష స్పందన వస్తోందన్నారు. ఒకరుద్రంపేట పంచాయతీలోనే ఈరెండేళ్లలో 13కోట్లరూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కనీసం ఇక్కడ ఒకచిన్న అభివృద్ధికూడా జరగలేదన్నారు. కేవలం చిన్న చిన్న కారణాలవల్ల ఇన్నేళ్లుగా రోడ్డును అలాగే పెండింగ్‌లోఉంచారన్నారు. తామ అధికారంలోకి వచ్చిన తర్వాతనే దానికి పరిష్కా రంచూపించామన్నారు. దీనివలన ఎంతోమంది ప్రజలకు ఉపయోగ చేకూరిందని తెలిపారు. మెగా డీఎస్సీ లో ఎలాంటి అక్రమాలు జరగకపోయినా వైసిపి నాయకులు రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారన్నారు. అసలు వీరిని ఎవరు పట్టించుకోలేదని కేవలం అందులో గొడ్డలిపార్టీ కార్యకర్తలు మాత్రమే పాల్గొంటున్నారని విమర్శలుచేశారు. గతంలో ఉపాధ్యాయులను బాత్రూంల వద్ద వైన్ షాపులవద్దఉంచి అవమానించిన జగన్‌కు, ఉపాధ్యాయ వృత్తిని గౌరవి స్తున్న నారా లోకేష్‌కి చాలా తేడా ఉందన్నారు. ప్రజలనుంచి తిరస్కర ణకు గురైన వారు మా ప్రభుత్వంపై విమర్శలుచేస్తున్నారన్నారు. వారు ఎన్ని కుట్రలు చేసినా మేము వెనక్కు తగ్గేదేలేదని ప్రతిఏటా జాబ్ క్యాలెండర్లు ఉంటాయని.. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీతో పాటు లిక్కర్ కుంభకోణం ఇలా ఏఅంశం పైన అయినా చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓదివాకర్, ఏఈ ఆదిశేషయ్య, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి హీదయాతుల్లా, సచివాలయ ఉద్యోగులు చంద్రశేఖర్, కులశేఖర్, ఉపేంద్ర, కవిత, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కోనంకి భక్తవత్సలం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, మార్కెట్ డైరెక్టర్ బోయపాటి బాలప్ప, యూనిట్ ఇన్చార్జిలు కదిరప్ప, వెంకటరాముడు, ఆది, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, టిడిపి నాయకులు కుమార్ నాయుడు, కొత్తకోట ఖాసీం, నాగభూషణం, ఎస్ఎం భాష, దబ్బర నవీన్ కుమార్, పెద్దన్న, బిజెపి నాయకుడు గణేష్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం సామూహిక బిందు సేద్య పథకం..!

**-రూ.899 కోట్ల వ్యయంతో 50వేల ఎకరాలకు నీటిని అందించే ప్రాజెక్టును పట్టించుకోరా?**
**-కోట్ల రూపాయలు విలువచేసే పరికరాలు తుప్పుపట్టి కళ్ళ ముందరే పాడవుతున్నాయ్**
**-ఆమిద్యాలవద్ద పరికరాల పరిశీలనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్**
**-కరువు జిల్లా ప్రయోజనానికై రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామని వెల్లడి**


ఆమిద్యాల గ్రామంవద్ద సామహిక బిందు సేద్యం పరికరాలను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**
ఉరవకొండ నియోజకవర్గంలోని 50వేల ఎకరాలకు సాగు నీటిని అందించడానికి నిర్దేశించిన సామూహిక బిందు సేద్యం పథకం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిపోతున్నా పట్టించుకోవడంలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ వాపోయారు. గురువారం ఆయన ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంవద్ద నిలువ ఉంచిన బిందు సేద్యం పరికరాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ హంద్రీనీవా, హెచ్ఎల్‌సీ కాలువల ద్వారా సాగునీరు అందని ఎత్తైన ప్రాంతాలకు పైప్‌లైన్ల ద్వారా నీటికి చేరవేసేందుకు 899.20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాలుగు సామూహిక బిందు సేద్య పథకాలను 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాల పరిధిలోని దాదాపు 50వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పథకంలో దాదాపు 25శాతం పనులు పూర్తి అయ్యాక 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి కొనగోలు చేసిన పైపులు, పంపులు, ఇతరత్రా పరికరాలు ఆమిద్యాల, ఉదిరిపికొండ ప్రాంతాల్లో ఎండ వానలతో కళ్ళముందరే తుప్పుపట్టి పాడవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే జరిగిన పనులు పనికిరాకుండా పోతున్నాయని వాపోయారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో అనంతపురం జిల్లా మరోసారి తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించే ఈ పథకాలను పక్కనబెట్టడం దురదృష్టకరమని డి.జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా ప్రజాప్రయోజనాల కోసం ప్రారంభించిన అభివృద్ధి పనులు ఆగిపోకూడదన్నారు. కరువు జిల్లాలో సాగునీటి పథకాలను నిర్లక్ష్యం చేయడం రైతాంగానికి అన్యాయం చేయడమే అవుతుందన్నారు. యుద్ధప్రాతిపదికన సామూహిక బిందు సేద్యం పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తిచేసి ప్రతిపాదిత ఆయకట్టుకు నీరు ఇవ్వని పక్షంలో రైతాంగంతో కలిసి జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, జిల్లా నాయకులు జె.మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, సహాయ కార్యదర్శులు డి.సుల్తాన్, నాగేంద్ర, నాయకులు బసవరాజు, సూరి, హసేన్‌భాష పాల్గొన్నారు.

# నాకు బస్సులు అంటే ప్రాణం

**- ప్రైవేట్ ట్రావెల్స్ సమస్యలపై 18న సమావేశాన్ని ఏర్పాటు చేశా**
**- మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి**


మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**
నాకు బస్సులు అంటే ప్రాణమని సంక్షేమంలో ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ సమస్యలపై ఈనెల 18న హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో హోటల్ జెడ్ సన్రైజ్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు యజమానుల సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఓనర్లు అందరూ తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ట్రావెల్స్ సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. డిజిటల్ ఆన్‌లైన్ యాప్‌ల ప్రభావంతో ప్రైవేట్ ట్రావెల్స్ రంగం అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోందని ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో యజమానులు ఎవరి దారి వారు వెళ్లకుండా అందరూ కలసికట్టుగా ఐకమత్యంతో వ్యవహరిస్తూ బస్సు సర్వీసులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. తాను ఎవరికి వ్యతిరేకం కానని టికెట్ బుకింగ్‌లో ప్రైవేట్ యాప్‌ల నుండి ట్రావెల్స్ బస్సుల యజమానులను కాపాడుకునేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నానని ఆయన తెలియజేశారు.

# జిల్లాకు నియోజకవర్గం వారీగా అదనపు ఏఈఆర్‌ఓల నియామకం

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**


జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 06 ప్రభాతవార్త**
అనంతపురం జిల్లాకు నియోజకవర్గం (మండలాల) వారీగా అదనపు ఏఈఆర్‌ఓలను భారత ఎన్నికల సంఘం నియామకం చేసిందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా ఇందుకు సంబంధించిన గెజిట్ ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసిందని తెలిపారు. ఇంతకుముందు ఉన్న ఏఈఆర్‌ఓలకు అదనంగా సహాయక ఎన్నికల నమోదు అధికారుల (ఏఈఆర్‌ఓ)ను నియమించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గాల వారిగా రాయదుర్గం నియోజకవర్గానికి 148 మంది,149 ఉరవకొండ ,150 గుంతకల్ ,151 తాడిపత్రి ,152 సింగనమల ,153 అనంతపురం ,154 కళ్యాణదుర్గం ,155 రాప్తాడు నియోజకవర్గాల వారిగా అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చెప్పారు.

# ఆగస్టు 9 నుండి "హర్ ఘర్ తిరంగ"

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి, ఆగస్టు 6, ప్రభాతవార్త**


జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా – 2026" కార్యక్రమాన్ని, అలాగే "వందే మాతరం" గీతం ఆవిర్భావానికి 150 సంవత్సరాల సంబరాలను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లాలో ఆగస్టు 9 నుండి 17 వరకు విస్తృత స్థాయిలో దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో పాటు ప్రజల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత, జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో తిరంగా ర్యాలీలు, బైక్, సైకిల్, ఈబైక్ ర్యాలీలు, దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, వందే మాతరం సామూహిక గానం, "సెల్ఫీ విత్ తిరంగా" ప్రచారం, తిరంగా ప్రదర్శనలు, ప్రభుత్వ భవనాలకు త్రివర్ణ విద్యుత్ దీపాలంకరణ, భారీ రంగవల్లుల కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జాతీయ పతాకాల లభ్యత కోసం స్వయం సహాయక సంఘాలు, స్థానిక తయారీదారుల ద్వారా ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 14న "విభజన భీభత్స స్మృతి దినం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక సమావేశాలు, డాక్యుమెంటరీ ప్రదర్శనలు, ఉపన్యాసాలు, చర్చా కార్యక్రమాలు, రెండు నిమిషాల మౌన నివాళి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ప్రజలందరూ తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, నిర్వహించే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి గారూ.. మీరైనా న్యాయం చేయండి..!

**- డిఎస్సీ-2025లో అన్యాయం జరిగిందని యువతి నిరాహార దీక్ష**
**- దీక్షకు అనుమతి లేదంటూ భగ్నం చేసిన పోలీసులు**

**గుంతకల్లు, ఆగస్టు 6 ప్రభాతవార్త**



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితురాలు ప్రభావతి

ముఖ్యమంత్రి గారు..మీరైనా న్యాయం చేయండం టూ ఓ యువతి కన్నీటి పర్యంతమైంది. విద్యాశాఖ అధికారులు తనకు అన్యాయం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. అధికారుల చుట్టూ వందల సార్లు తిరిగినా తన సమస్యను పట్టించుకోలేదని వాపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహించిన 2025 మెగా డీఎస్సీలో పట్టణానికి చెందిన ఉడుదాల ప్రభావతి 130వ ర్యాంకు సాధించింది. అయితే గెరివి అంజినప్ప అనే మరో అభ్యర్థి పీహెచ్ కోటాలో ఉద్యోగం పోయినందున హరిజాంటర్ రిజర్వేషన్ వల్ల ప్రభావతి ఉద్యోగం పోయిందని అధికారులు చెప్పారని తెలిపింది. కానీ అది బీసీ-ఏ కోటా అని కేవలం డిఈవో, ఇతర ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన ఉద్యోగం పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. తమ కుటుంబం మొత్తం తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తున్నారని చెప్పింది. ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నానని, అధికారుల వల్లే తీవ్రంగా నష్టపోయానన్నారు. తన ఉద్యోగం తనకు దక్కకపోతే మరణమే శరణ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంది. ఇదిలా ఉండగా దీక్షా శిబిరానికి తెలుగుదేశం పార్టీ జెండాలు కట్టి దీక్ష ప్రారంభించారు. దీంతో అనుమతి లేదంటూ పోలీసులు దీక్షను భగ్నం చేశారు. అయితే ప్రభుత్వ పెద్దల నుండి హామీ లభించిందని బాధితురాలి కుటుంబసభ్యులు తెలిపారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం


పేదలకు సన్న బియ్యాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆర్డిఓ నాగ ప్రసన్న లక్ష్మీ

**మడకశిర టౌన్ ఆగస్టు 6 ప్రభాతవార్త.**
మడకశిర పట్టణంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన పేదలకు మసూరి బియ్యం పంపిణీ పథకాన్ని గురువారం ఉదయం సత్య సాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆర్డీవో నాగప్రసన్న లక్ష్మి, తెదేపా నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ.. పేదలు సైతం సన్న బియ్యం వినియోగించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రినారాలోకేష్ బాబుల ఆదేశాలతో పేద ప్రజలకు రూ.50కే కిలో బియ్యం ప్రకారం ప్రతి నెల ఒక్కో రేషన్ కార్డుకు 10 కిలోలు చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలు అందరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, టిడిపి జిల్లా కమిటీ అధ్యక్షులు ఓబులేసు, నాగేంద్ర,సింగల్ విండో అధ్యక్షుడు కన్న నరేష్, మండల కన్వీనర్ నాగరాజు,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, మాజీ కౌన్సిలర్లు ఉమాశంకర్, సుబ్బరాయుడు, బలరాం, రమేష్, నారాయణప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవి, మార్కెట్ డైరెక్టర్ బద్రి,పట్టణ బూత్ కమిటీ అధ్యక్షుడు రమేష్,కిరాణా వర్తకులు ఆదినారాయణ, సత్యనారాయణ, బద్రీనాథ్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుతి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,జయరామప్ప, టిడిపి నాయకులు, భాస్కర్ రెడ్డి,పుల్లయ్య చౌదరి, సురేష్, ఈశ్వర్, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు వెళ్లగొట్టారు

**- కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలో రాష్ట్రానికి రూ.24 లక్షల కోట్లతో భారీ పెట్టుబడులు**
**- ఒక్క పుట్టపర్తి నియోజకవర్గానికే రూ.1.51 లక్షల కోట్ల భారీ పరిశ్రమలు**
**- రైతుల సంక్షేమమే సిఎం చంద్రబాబు ధ్యేయం - ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**


డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**అమడగూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**
వైసీపీ పాలనలో రాష్ట్రానికి రావాల్సిన అనేక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి దాదాపు 24 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలంలోని జౌకలకొత్తపల్లి గ్రామంలో గురువారం చేపట్టిన టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గానికి 1.51 లక్షల కోట్ల విలువైన భారీ పరిశ్రమలు మంజూరయ్యాయని, వాటి ద్వారా వేలాది మంది యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. రైతులకు భూ హక్కులను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తోందన్నారు. రైతులఅభ్యున్నతికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాలలో అందుతున్న విద్యాభ్యాసం, విద్యా ప్రగతి, నాణ్యమైన భోజనం, పౌష్టికాహారంపై విద్యార్థులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేలా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాల గురించి తెలుసుకుని వారికి ప్రోత్సాహకరమైనసూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి విద్యార్థి ఉన్నతలక్ష్యాలను సాధించేలా కృషిచేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నోటుపుస్తకాలను విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్ స్వప్న పార్వతమ్మ, ఏపీయుఎఫ్ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నల్లమాడ సిఐ శ్రీనివాసులు, ఎంపిడిఒ శకుంతల, ట్రాన్స్‌కో ఏఈ చంద్రనాయక్, రఘువీరారెడ్డి, బోడెప్ప అలియాస్ వెంకటరమణ, గాండ్ల చెన్నప్ప, జనసేన పార్టీ శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు ఒలిపికిష్టప్ప, మాజీ ఎంపిపిరామచంద్ర, కే,రెడ్డప్ప చలమయ్య, నారాయణస్వామి, సర్వేయర్ సురేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్‌జెసి సిబ్బంది, కార్యకర్తలు, రైతులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయవచ్చు

**క్లెయిమ్స్ , అబ్జెక్షన్లు సంబంధిత ఈఆర్‌ఓలకు ఫైల్ చేయవచ్చు**
**టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**


వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 06 ప్రభాతవార్త**
2026 ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి ప్రదర్శించబడిన నేపథ్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కొరకు ఆగస్టు 30 వరకు అవకాశం ఉందని, సదరు ఓటరు జాబితాపై ఏవైనాఅభ్యంతరాలు ఉంటే క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్లు సంబంధిత ఎఈఆర్ఓ, ఈఆర్‌ఓలకు ఫైల్ చేయవచ్చని, నోటీస్ లను రెండు మూడు రోజుల్లో పంపిణీ చేసి హియరింగ్ ప్రక్రియ త్వరిత గతిన నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం సంబంధిత ఈఆర్‌ఓలతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈఆర్‌ఓలు క్లెయిమ్స్ మరియు ఆబ్జెక్షన్స్ పై, జెనరేట్ అయిన నోటీసులు వెంటనే పంపిణీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న నోటీసులన్నింటినీ జెనరేట్ కాని వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నోటీసుల డెలివరీ పనిని వచ్చే 2-3 రోజుల్లో తప్పని సరిగా పూర్తి చేయాలని, ప్రతి రోజు కనీసం 1 లక్ష నోటీసులు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో మొత్తం సుమారు 10 మంది ఈఆర్‌ఓలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలో మొత్తం 3,83,391 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,64,640 నోటీసులు జనరేట్ అయ్యాయనీ, ఇంకా 1,16,381 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయనీ, ఎక్కువ నోటీస్ లు జనరేషన్ పెండింగ్ ఉన్నవి తాడిపత్రి మరియు అనంతపురం అర్బన్ అని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నోటీస్ డెలివరీ జరిగిన తర్వాత 7 రోజుల వ్యవధి ఉండేలా హియరింగ్ తేదీ పెట్టాల్సి ఉంటుందన్నారు. సాధారణంగా నోటీసు డెలివరీ చేసినప్పుడే ఈఆర్‌ఓ లేదా ఎఈఆర్‌ఓలు హియరింగ్ తేదీ ఫిక్స్ చేస్తారనీ, దాని ఆధారంగా వెంటనే హియరింగ్స్ ప్రారంభించి, కేసులు క్లోజ్ చేయాల్సి ఉంటుందని, ఇలా ముందుగానే మొదలుపెడితే మంచిదన్నారు. సదరు సమాచారం, ఫోటోలు, సంబంధిత పత్రాలు అన్నీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

# నియంతలా వ్యవహరిస్తే కాల గర్భంలో కలవక తప్పదు


వైసిపి రిలే దీక్షలో మద్దతుగా కూర్చున్న సిపిఐ నాయకులు

**మొదటిపేజీ తరువాయి...** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. తొలి రోజు దీక్షలో వైసిపి యువజన విభాగం, ట్రేడ్ యూనియన్ నేతలతోపాటు నగరంలోని 1 నుంచి 13వ డివిజన్‌లకు చెందిన నేతలు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగం ఇవ్వకుంటే రూ.3వేలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చినా రెండేళ్లు గడిచినా హామీ నెరవేర్చలేదన్నారు. అదే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.9,500 కోట్లు బకాయిలు పెండింగ్‌లో పెట్టారని, మెగా డిఎస్సీ పేరుతో దగాచేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు స్పోర్ట్స్ కోటా పేరిట అనర్హులకు ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులను వంచించారని మండి పడ్డారు. గుంతకల్లులో టిడిపి నేత కుమార్తెకు డిఎస్సీలో అన్యాయం జరిగిందని, టిడిపి జెండాలతోనే నేడు నిరసన చేస్తుండటం డిఎస్సీలో అక్రమాలు చేసుకున్నాయనడానికి నిదర్శనం అన్నారు. విద్యార్థి, యువత సమస్యలపై వైసిపి ఆధ్వర్యంలో ప్రజా స్వామ్య యుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుపై ఎమ్మెల్యే బోండా ఉమా ఆధ్వర్యంలో దాడులు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ప్రధాని మోదీ అండ చూసుకుని విర్రవీగితే కూటమి నేతలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. డిఎస్సీ అక్రమాలలో మంత్రి నారాలోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పార్టీ నేతలతో కలిసి హాజరై దీక్షలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. డిఎస్సీలో అక్రమాలు జరిగాయని పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరగలేదన్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా అనంతపురం జిల్లా యాడికిలోనూ, విజయవాడలోనూ వైసిపి దీక్షలపై టిడిపి దాడులు చేయడం అప్రజాస్వామిక చర్యలు అన్నారు. తాడిపత్రిలో ఒక మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితిని కల్పించారన్నారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు మీరే రాజులు మరొకరకు రాకూడదని శాశిస్తున్నారా అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తే చంద్రబాబుకు నూకలు చెల్లుతాయని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా చంద్రబాబు అప్రజాస్వామిక చర్యలు, ప్రజా వ్యతిరేక విధానాలపై కలిసి పోరాడుతామని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం రిలే దీక్షలో కూర్చున్న పార్టీ నేతలు, శ్రేణులకు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప జేశారు. కార్యక్రమంలో పలువురు వైసిపి పార్టీ ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.